ప్రజాశక్తి

సోమవారం 1 మే 2023 | 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సుందరయ్య మళ్లీ ఎప్పుడొస్తావయ్యా..!

సుందరయ్య మీలాంటి నేతలెందరయ్యా.. సింహపురి గడ్డపై పురుడు బోసుకొని ... అంచలం చెలుగా ఎదిగి భరతమాత ముద్దుబిడ్డగా ఎదిగావయ్యా... రాజకీయ నేతంటే ఇలా ఉండాలి..దశబ్దాలు గడిచినా మీ పేరు, మీ రూపం, నిబద్దత, నిజాయతీ, దేశ ప్రజల్లో అలాగే నిలిచిందయ్యా...దళితులపై పెత్తం దారుల ఆగడాలను అడ్డుకున్నావయ్యా.. శత వసంతాలు దాటిపోయినా మీ జ్ఞాపకాలు మా మదిలోనే ఉన్నావయ్యా.. పేదలు, కార్మికులు, కర్ష కులు, కష్టజీవుల కోసం జీవితాంతం పరితపించి నావయ్యా, ..మీరు మా నుంచి దూరమైనా మీ ఆశయాలు మా గుండెల్లో గూడు కట్టుకున్నా యయ్యా..మరో శతాబ్ధం గడిచినా మీ పేరు...మీ రూపం...మీ జ్ఞాపకాలు నేటి తరానికి తీపి గుర్తులుగానే ఉంటాయి. 1913 మే 1న విడవలూరు మండలం, అలగానిపాడులో ఉదయించిన ఎర్రసూర్యుడు.. 1985 మే 19న అస్తమించారు. ఓ సాధారణ వ్యక్తిగా వచ్చి ప్రపంచానికి మార్గదర్శిగా మారి మనల్ని వదిలి వెళ్లిన భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య ఆయన 110వ జయంతి ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కూడా నేడే. ఈ రెండు పండుగలను జరుపుకోడానికి కార్మికులు, ప్రజలు సిద్ధమయ్యారు..

- నేడు 110వ జయంతి
- ప్రపంచ కార్మికుల దినోత్సవం
- మేడే సంబరాల్లో కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పుచ్చలపల్లి సుందర య్య ఇది పేరు కాదు... కోట్లాదిమంది గుండెచప్పుడు.. తుదిశ్వాస వరకు ఎర్రజెండాను దేశవ్యాపితంగా రెపరెపలాడించిన విప్లవమూర్తి. భరతమాత ముద్దుబిడ్డ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నిరాడంబరతకు ఆయన నిలువుటద్దం..నిత్య అధ్యా యన శీలి. క్రమశిక్షణకు పెట్టింది పేరు.. అపార విజ్ఞాన వంతుడు.. తెల్లటి పైజామాలో గొంగళిపైన కప్పుకొని నిర్మలంగా కనిపించే విప్లవ మూర్తి. విడవలూరు మండలం, అలగాని పాడు గ్రామంలో పుచ్చలపల్లి శేషమ్మ, వెంకట రామిరెడ్డి దంపతులకు 1913 మే 1న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. బాల్యం నుంచే అభ్యుదయ పెంపొందిం చుకున్నారు. అమీర్ హైదర్‌ఖాన్ ప్రోత్సాహం, స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమం వైపు అడుగులేశారు. చివర వరకు పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం పోరాడారు. విశాలాంధ్రలో ప్రజా రాజ్యం రావాలని సుందరయ్య ఆశించారు. విశాలాంధ్ర ఏర్పాటు జరిగింది. ప్రజారాజ్యం రాలేదు. సుందరయ్య కలలుకన్న విశాలాంధ్ర ఇప్పుడు రెండు ముక్కలైంది. తెలుగు రాష్ట్రం అభివృద్ధి కోసం ఆయన కన్న కలలు అలాగే ఉన్నాయి. 2లో..



పుచ్చలపల్లి సుందరయ్య

నేడు ప్రచార భేరి ముగింపు

నర్తకి సెంటర్‌లో భారీ బహిరంగ సభ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బిజెపి, నరేంద్రమోడీ నుంచి దేశాన్ని రక్షించాలని గత నెల 14 నుంచి 30 వరకు జరిగిన ప్రచార భేరి నేడు ముగియనుంది. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 3 గంటలకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. స్థానిక ఎబిఎం గ్రౌండ్ నుంచి సుందరయ్యబొమ్మ మీదుగా నర్తకి సెంటర్ భారీ ర్యాలీ జరగనుంది. నర్తకి సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి,. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన నున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అధ్యక్షత వహించనున్నారు. జిల్లా వ్యాపితంగా భారీ సంఖ్యలో సిపిఎం, సిపిఐ నేతలు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు.



ఎంఎ బేబి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు



కె నారాయణ, సిపిఐ జాతీయ కార్యదర్శి

నేడు 'డయల్ యువర్ కమిషనర్'

ప్రజాశక్తి- నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'స్పందన'లో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో భాగంగా ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో 9:30 నుంచి 10:30 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన ఆదివారం వెల్లడించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు నగర పాలక సంస్థ కార్యాలయానికి రాకుండా 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చును. కార్యాలయానికి రాగలిగిన వారు వచ్చి స్పందన కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో కమీషనర్‌కు అందజేయవచ్చున్నారు. తాను అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామి కమీషనర్ తెలిపారు.

పట్టు వీడని 'మేకపాటి' 7వ పేజీలో..

సమర్థవంతంగా 'నాడు -నేడు పనులు 3వ పేజీలో..

వైసిపి పాలనలో దిగజారిన వృద్ధి రేటు 4వ పేజీలో..

వరికుంటపాడులో వర్షం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పలుచోట్ల ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. మండలంలోని 24 పంచాయతీల్లో ఈ పరిస్థితి ఏర్పడింది. దీనితో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మండలంలోని కరటం పాడు జెడ్‌పి హైస్కూల్ పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి విద్యార్థులు వేసవి సెలవుల్లో పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా దీవెన, అమ్మబడి మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు రెండు జతల దుస్తులు షఉలు అందజేస్తానని తల్లిదండ్రులకు వివరించారు. ఇన్ని అవకాశాలున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించుకోవాలని తెలిపారు. గార్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి సహాయ సహకారాలు అందిస్తారని, వాటిని ఉపయోగించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

ఆత్మకూరు - అరుణాచలంకు ప్రత్యేక బస్ సర్వీస్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

5వ తేదీ శుక్రవారం పౌర్ణమి సందర్భంగా 4వ తేదీ ఉదయం 8 గంటలకు ఆత్మకూరు నుండి అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు (సర్వీస్ నెంబర్ 94320)ను ఏర్పాటు చేసినట్టు ఆత్మకూరు డిపో మేనేజర్ కరీమున్నిసా తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్స్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. టికెట్ ధర రూ.1600లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అరుణాచలం వెళ్ల ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పూర్తి సమాచారం కోసం కింది ఫోన్ నెంబర్లను డిఎం ఆత్మకూరు 9959225645, డివి సుబ్బయ్య కండక్టర్ 8555929504 సంప్రదించాలన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కలగనాథ స్వామి ప్రాచీన దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి టిటిడి పురోహితులతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. సోమవారం శ్రీవారి కళ్యాణం, టిటిడి బృందం వారిచే అన్నమాచార్య కీర్తనల కచేరి రాత్రి 8 గంటల నుండి అన్నదాన వితరణ చేపడుతున్నట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు స్వామివారి గ్రామోత్సవము రంగరంగ వైభవంగా నిర్వాహిస్తామన్నారు. కావున కుటుంబ సమేతంగా పై కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని అర్చక స్వామి, ఆలయ కమిటీ తెలిపింది.

నేటి నుంచి వేసవి సెలవులు

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని అన్ని పాఠశాలకు సోమవారం నుండి ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించినట్లు ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు మే 1వ తేదీ నుండి మండలంలోని అన్ని యాజమాన్యాలు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించాలన్నారు. జూన్ 12న పాఠశాలలు పునప్రారంభించాలని తెలిపారు. ఈ వేసవి సెలవులను విద్యార్థులు విజ్ఞానదాయకంగా గడపడానికి సమ్మర్ యాక్టివిటీస్‌ను నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని ఈ క్యాంపును అర్థవంతంగా నిర్వహించడానికి గానూ ప్రోత్సాహించాలన్నారు. విద్యార్థులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని మార్గదర్శనం చేస్తూ రోజుకు ఒక గంట సమయం విద్యార్థుల కోసం కేటాయించి విద్యార్థులకు అనుగుణమైన పలు కృత్యాలను సూచిస్తూ వాటి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుని ఉపాధ్యాయులు వారి టీచింగ్ డైరీలో నమోదు చేసుకోవాలన్నారు. పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులకు అందజేసినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ క్యాంపునకు సహకారాన్ని అందించాలన్నారు.

మొదటిపేజీ తరువాయి...

సుందరయ్య మళ్లీ ఎప్పుడొస్తావయ్యా..!

అలగానిపాడు నుంచే ఉద్యమం..!

సుందరయ్య తన స్వగ్రామం నుంచే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 15 సంవత్సరాల పసిప్రాయంలో ప్రజల కోసం పెద్దలను ఎదిరించి నిలిచారు. వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించారు.అక్కడ నుంచే ఉద్యమం ప్రారంభించారు. వ్యవసాయ కూలీలకు న్యాయమైన కూలీలు అందించేందుకు అయన పునాది వేశారు. 1936లో గ్రామంలో కూలీ సంరక్షణ సంఘం ఏర్పాటు చేశారు. దానిని రాష్ట్ర వ్యాపితంగా విస్తరించి వ్యవసాయ కార్మిక సంఘం నిర్మించారు. ఆ సంఘం ఇప్పుడు దేశవ్యాపితంగా వ్యవసాయ కార్మికులకు అండగా అతి పెద్ద సంఘంగా ఏర్పడింది. సుందరయ్య స్ఫూర్తితో దేశంలో అనేక కూలీ పోరాటాలు సాగుతున్నాయి. స్వామీ వివేకానంద ఉపన్యాసాలకు సుందరయ్య ఆకర్షితులయ్యారు. ఆయన సోదరులు డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నబాటలోనే నడిచారు. పేద ప్రజల పట్ల ప్రేమానురాగాలు పెంపొందిం చుకొని ప్రజల మనుషులుగా మారిపోయారు. సుందరయ్య రష్యా సోషలిజం- విప్లవం గురించి అధ్యయనం చేశారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షణ భారత దేశానికివచ్చిన అమీర్ హైదర్‌ఖాన్ సుందరయ్యను ఎంతగానో ప్రోత్సహించి కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికి బాటలు వేసేలా చేశారు. దేశం గర్వించదగ్గ నేతగా ఆయన ఎదిగారు. ఇప్పటికీ సుందరయ్య చరిత్రను రాజకీయ నేతలు అధ్యయనం చేస్తారంటే ఆయన నిబద్ధత, నిజాయతీ అర్ధమౌతుంది. చిన్నపాటి పదవివస్తేనే కోట్ల సంపాదించుకునే ఈ రోజుల్లో ఆయన తన ఆస్తిని సైతం పేదల కోసం ఖర్చుచేసిన త్యాగజీవి. పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లిన ఒకే ఒక్కరు మన సుందరయ్య. ఇది ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన స్ఫూర్తి ప్రధాత అలాంటి నేతను శాటిలైట్ వేసుకొని దేశమంతా వెతికినా ఎక్కడా కనిపించరు. అది మన సుందరయ్య నిజాయతీ, ఆ మహానుభావుడు జయంతి నేడు. ఆయన జ్ఞాపకాలు మాత్రం మనపక్కనే బుజంతట్టి నిద్రలేపుతున్నాయి. ఆయన స్ఫూర్తితో పనిచేసినప్పుడు ఆయనకు మనమిచ్చే నివాళి. సుందరయ్య విశాలాంధ్రలో ప్రజారాజ్యం రావాలి, చూడాలని పోరాటం చేశారు. 1942లో విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే పుస్తకం రచించారు. సుందరయ్య ఆశించినట్లు చెన్నయ్ నుంచి రాష్ట్రం విడిపోయి తెలంగాణ, రాయలసీమ, కోస్తా ప్రాంతాలు ఒక్కటై విశాలాంధ్ర ఏర్పడింది. ప్రజా రాజ్యం కోసం సుందరయ్య పనిచేశారు. రాష్ట్రంలోని వనరులు, అబివృద్ధిపై సమగ్ర అవగాహన కలిగిన నేత ఎవరైనా ఉన్నారంటే అప్పట్లో సుందరయ్య మాత్రమే. విశాలాంధ్ర రెండు ముక్కలైపో యింది. పాలకులు ప్రజా సంక్షేమం, అభివృద్ధి, నిజాయతీ వంటి అంశాలను పట్టించుకోకుండా పదవంటే కేవలం అధికారం కోసం అనేలా వ్యవహరిస్తున్నారు. సుందరయ్య లాంటి మహాను భావులను స్మరించుకుంటేనైనా భావితారాలకు భవిష్యత్తు ఉంటుంది. తరాలు మారినా, యుగాలు గడిచినా సుందరయ్య ముద్ర ప్రజల్లో ఎప్పటికీ ఉంటుంది.

కులం గోడలు కూల్చేస్తూ..!

సుందరయ్య తన చిన్ననాడే కులవివక్షను వ్యతిరేకించారు. తన పేరులోని రెడ్డి ఓ సామాజిక వర్గాన్ని తెలుపుతుందనే ఉద్దేశంతో ఆ పదాన్ని తొలగించుకున్నారు. అప్పటి నుంచి ఆయనను సుందరయ్యగా పిలిచేవారు. గ్రామంలో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఊర్లో ఉన్న నీళ్ల బావిలో దళితులు నీళ్లు తీసుకోడానికి అవకాశం లేకుండా పెత్తందారులు చేశారు. దీనిపై ఆయన పెత్తందారులతో యుద్ధమే చేశారు. దళితవాడ, ఊర్లో ఉన్న బావిలోని నీళ్ల కలిపి అందరూ ఒక్కటేనని కులం లేదని నిరూపించారు. ఊర్లో జరిగే వేడుకలకు దళితులను దూరంగా పెట్టడడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరినీ కలిపి సహబంతి భోజనాలు ఏర్పాటుచేశారు. సుందరయ్య తుది శ్వాసవరకు పేదల కోసమే ఆలోచించారు. జీవించారు. ఆరోగ్య సహకరించకపోయినా పార్టీ, ప్రజల కోసం పనిచేశారు. ఆయనకు మూడు ఆపరేషన్లు జరిగాయి., కామెర్లు కావడంతో 1953లో ఢిల్లీలో ఒకసారి ఆపరేషన్ చేశారు. పేగుల్లో పుండు ఏర్పడడంతో మళ్లీ మద్రాసులో చేశారు. మూడో సారి 1960లో రష్యాలో ఆపరేషన్ చేశారు. వైద్యులు వదిలిన చిన్న పేగు పెద్దదైంది. దాంతో అన్నంతిన్న రెండు గంటల వరకు నిద్రపోయేవారు కాదు. 1985 మే 19న మద్రాసులో అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. నేడు ఆయన జయంతి ఆయన జ్ఞాపకాలు మాత్రం అలాగే ఉండిపోయాయి. ఆయన వదిలి వెళ్లిన బాధ్యతలు మన ముందు అలాగే ఉన్నాయి. సుందరయ్య లాంటి నేతల కోసం ఇప్పుడు దేశం ఎదురుచూస్తుంది. మళ్లీ సుందరయ్య లాంటి నేతలు ఎప్పుడొస్తారని ఆశగా దేశం, ప్రజలు ఆశగా చూస్తున్నారు, ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే నేడు. రెండు పండుగలను జరుపుకోడానికి జిల్లాప్రజలు సిద్ధమయ్యారు.

ఉచిత కంటి, దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం బోగోలు మండలం బిట్రగుంట విశ్వనాథ రావు పేట పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆదివారం ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని ప్రభుత్వ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లూరు ప్రముఖ డాక్టర్లు కంటి వైద్యులు బీరం రాజేందర్‌రెడ్డి స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ నెల్లూరు, డెంటల్ సర్జన్ డాక్టర్ తిరుపతమ్మ బోగోలు, ఉచితంగా కంటి, దంత పరీక్షలను నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశారు. రోగులకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి బోగోలు మండల అధ్యక్షులు షేక్ నూరుద్దీన్, ఉపాధ్యక్షులు బత్తుల రవిచంద్ర, సర్పంచ్ గండూరి మంజుల, వార్డు సభ్యులు బొంత సుధీర్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

'విఎస్‌యు' సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి



విక్రమ సింహపురి యానివర్శిటీ కాలేజీ కావలి యూనిట్-1 విభాగం ప్రోగ్రామ్ అఫీసర్ డాక్టర్ ఎం.సుశీల, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జువాలజీ ఆధ్వర్యంలో దత్తత గ్రామం సిరిపురంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం వారంరోజులు పాటు నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరంను వి.ఎస్.యు. కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ ప్రత్యేక శిబిరం ఆదివారంతో ముగిసిందని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.సుశీల తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు దత్తత గ్రామంలో వివిధ కార్యక్రమాలను చేపట్టారని వివరించారు. కార్యక్రమంలో భాగంగా స్టేట్ కో-ఆర్డినేటర్ ఉదయ్‌శంకర్ దత్తత గ్రామంలో సందర్శించారు. ఈ కార్యక్రమం చివరి రోజున వాలంటీర్లు అందరికి ఎన్.ఎస్.ఎస్. సర్టిఫికెట్లు అందజేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడే విజయవంతానికి పిలుపు



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

కార్మికుల పండగ మేడేను ఘనంగా నిర్వహించడానికి ప్రతి కార్మికుడు పాల్గొనాలని సిపిఎం, సిఐటియు, రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో వారు మాట్లాడుతూ మండల ప్రజలకు అన్ని రంగాల కార్మికులకు నాయకులకు ముందుగా మేడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కార్మికుడు మే ఒకటిన జరుపుకునే పండుగ లాంటి ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని శాఖల యూనియన్ల తమతమ ప్రాంతాలలో జెండాలను ఎగరవేసి 10 గంటలకు ఉదయగిరి స్థానిక బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని జెండాను ఎగరవేసేందుకు కలిసి రావాలన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్ధీన్ బాషా, సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, మండల మహిళ ఐద్వా నాయకురాలు కామాక్షమ్మ పాల్గొన్నారు.

ముమ్మరంగా 'మేడే' ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో మేడే సందర్భంగా పలు ప్రాంతాల్లో మే డే ఏర్పాట్లను ముమ్మరం గా చేస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయం, ఏకలవ్య నగర్, ఎల్‌ఆర్‌పల్లి, పడమట వీధి, మున్సిపల్ బస్టాండ్, పాతమున్సిపల్ బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు 8 గంటలకి కార్యక్రమం



మే డేకు ముస్తాబైన సిపిఎం కార్యాలయం

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష్మణరావుపల్లి శాఖ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులు కర్షకులు ప్రజా సంఘాలు అభిమానులు పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య, డివైఎఫ్ఐ నాయకులు నంద శీను, రమణయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ ఉన్నారు.

సమర్ధవంతంగా నాడు-నేడు పనులు

సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారిణి సిహెచ్ ఉషారాణి

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడమే కాకుండా అదనపు తరగతి గదులు నిర్మించి నిరుపేదలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పనులకు శ్రీకారం చుట్టింది. పాఠశాలల కమిటీల పర్యవేక్షణలో జిల్లాలో నాడు - నేడు ఫస్టు ఫేజ్ పనులు పూర్తి చేశారు. రెండవ విడత పనుల ప్రారంభానికి ముందస్తూ చర్యలు అధికారులు ప్రారంభించారు. సెంకడ్ ఫేస్‌లో జిల్లాలో ఎన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నారో సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారిణి సిహెచ్ ఉషారాణి మాటల్లో..

ప్రశ్న. నాడు-నేడు సెకండ్ ఫేజ్ కింద ఎన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారు.. ఎస్టిమేషన్లు ఎంత వేశారు. ప్రభుత్వం అడ్వాన్స్‌గా ఎంత నిధులు విడుదల చేసింది..?

జవాబు. నాడు-నేడు సెకండ్ ఫేజ్ కింద జిల్లా వ్యాప్తంగా 1112 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. వేసవి సెలవులు పూర్తి అయ్యేలోగా ఈ పనులు పూర్తి చేసి రానున్న విద్యాసంవత్సరాలనికి పాఠశాలలను అందంగా తీర్చి దిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ సెకండ్ ఫేజ్‌లో 726 ప్రైమరీ పాఠశాల ల్లో, 173 అప్పర్ ప్రమరీ పాఠశాలల్లో, 164 పాఠశాలల్లో 1244 అదనపు తరగతి గదులు నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. ఈ పనులు పూర్తి చేసేందుకు రూ.326 కోట్లు 3లక్షలు ఖర్చు చేసేందుకు ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేశాం. అడ్వాన్స్‌గా 52 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వం రూ.8 కోట్ల 63లక్షల79వేలు నిధులు విడుదల చేసింది.



ప్రశ్న. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనుల నిర్వహణకు నాడు-నేడు పథకంలో మొదటి విడతలో ఎన్ని పాఠశాలల్లో పనులు నిర్వహించారు. ఎంత మేరకు నిధులు ఖర్చు చేశారు..?

జవాబు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నాడు-నేడు పనులు మొదటి విడత పనులు విజయవంతంగా పూర్తి చేశాం. జిల్లాలో 655 ప్రైమరీ స్కూల్స్, 148 అపర్ ప్రైమరీ స్కూల్స్, 261 హైస్కూల్స్‌లో పనులు నిర్వహించాం. ఈ పనులు కింద పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం వంటివాటితో పాటు ఆర్‌ఒ సిష్టం, విద్యుత్తు సౌకర్యం, పెయింటింగ్, గ్రీనరీ బోర్డులు ఏర్పాటు చేశాం. ఈ పనులు చేసేందుకు రూ.206 కోట్ల 84 లక్షల20 వేలు ఎస్టిమేషన్‌గా నిర్ణయించగా రూ.198 కోట్లు 98 లక్షల, 64 వేలు ఖర్చు చేశాం.

ప్రశ్న. నాడు-నేడు మొదటి ఫేజ్‌లో ఏయే పాఠశాలలో ఏయే పనులు చేశారు..?

జవాబు. నాడు-నేడు మొదటి పేజ్ అభివృద్ధి పనుల్లో 945 పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం చేశాం. అదేవిధంగా 1053 పాఠశాలల్లో మరమ్మత్తులు చేశాం. 1048 పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక వసతులు కల్పించాం. 1041 పాఠశాలల్లో ఆర్‌ఒ సిష్టం ఏర్పాటు చేసి పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాం. బోర్లు వేయించడం వంటివి చేశాం. 911 పాఠశాలలకు విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చొని చదువుకొనేందుకు అనుకూలంగా డస్కులు పంపిణీ చేశాం. 1055 పాఠశాలల్లో గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేశాం. 1029 పాఠశాలలకు పెయింటింగ్ వేయించి అందమైన, అహ్లాదభరితమైన వాతావరణం సృష్టించాం. 812 పాఠశాలల్లో స్మార్టు టీవీలు ఏర్పాటు చేసి ఇంగ్లీషు ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చాం. 44 పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాం.

ప్రశ్న. జిల్లాలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు పరిధిలో కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయాలు ఉన్నాయి.. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు ఎంపిక చేసిన విద్యార్థులందరూ పాఠశాలలకు వస్తున్నారా..?

జవాబు. జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు పది అందుబాటులో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒక్కొక్క పాఠశాలలో 6వ తరగతిలో 40మంది విద్యార్థుల ప్రవేశానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తును ఆహ్వానించాం. దరఖాస్తు చేసుకున్న పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికల్లో అర్హులైన వారితో సీట్ల భర్తీ దాదాపుగా పూర్తి చేశాం. ఎస్‌ఆర్ పురంలో 5వ తరగతికి, 8వ తరగతికి సంబంధించిన రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయి. తడలో 8వ తరగతి విద్యార్థులు సీట్ల భర్తీ అయినప్పటికీ ఎక్కువ రోజుల నుంచి పాఠశాలకు రాకుండా ఇద్దరు విద్యార్థులున్నారు. ఈ విద్యార్థులు ఎందుకు తరగతులకు హాజరు కాలేదో విచారణ చేస్తున్నాం.

మాదకద్రవ్యాలపై అవగాహన

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని రాయపేట గ్రామంలో మాదక ద్రవ్యాల నిషేధంపై ఆదివారం కోవూరు సబ్ సిఐ నరహరావు గ్రామస్తులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, నాటుసారా అమ్మకాలు చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఎవరైనా గంజాయిని విక్రయిస్తూ ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.



ఉచితంగా ధ్యాన శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని షిరిడి సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నుంచి విద్యార్థులకు ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం మూరం రెడ్డి వెంకటేశ్వర్లు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. నెలరోజులపాటు ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి 10.30 గంటల వరకు ఆర్‌టిసి డిపో ఎదురుగా వీధిలో ఉన్న ధ్యాన మందిరంలో శిక్షణ తరగతులు కొనసాగుతుందని తెలియజేశారు. పూర్తి వివరాలు 8978358306 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా 'సంయుక్త' వార్షికోత్సవం



రామిరెడ్డిని, బీదను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ 8వ వార్షికోత్సవం ఆది వారం స్థానిక ఎస్‌బిఐ పక్కనున్న ది హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 8 సంవత్సరాలుగా సంస్థకు సహాయం అందజేసిన దాతలకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, బీదా మస్తాన్‌రావులు సన్మానం చేసి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం డాక్టర్ కె.శ్రీనివాసులు - వసంతలు ముఖ్య అతిథుల మీదుగా ఇద్దరు పేద మహిళలకు స్వయం జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా దాతల సహకారంతో ఆటో డ్రైవర్ సురేంద్ర చేస్తున్న సేవలను ఎంతగానో అభినందించారు. సంయుక్త సేవాసంస్థ కార్యాలయానికి అవసరమైన అద్దెను ఇకనుంచి బిఎంఆర్ చారి టబుల్ ట్రస్ట్ ద్వారా కడతామని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు హామీనిచ్చారు. అలాగే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర కుమార్తె లిఖిత డ్యాన్స్ స్కూల్ పెట్టుకోవడానికి స్థలం, బిల్డింగ్, నిర్మించుకోవడానికి అవసరమైన నిధులను కూడా అందించి సహాయ పడతామని తెలియజేశారు. ఈ వార్షికోత్సవంలో పాల్గొని నృత్య ప్రదర్శన ఇచ్చిన చిన్నారులకు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, బీదా మస్తాన్ రావులు రూ,10 వేలు కానుకగా అందజేశారు. పిల్లకు నృత్య శిక్షణ ఇచ్చిన సురేంద్ర కుమార్తె లిఖితను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, గంధం ప్రసన్నాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, డాక్టర్ బి సతీష్, డాక్టర్ పి.శ్రీధర్, నెల్లూరు రెడ్‌క్రాస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, డాకారపు రవిప్రకాష్, డాక్టర్ విజయ్ భాస్కర్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సుధీర్‌కుమార్‌రెడ్డి, సంస్థ శాశ్వతదాతలు, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తోట వెంకటేశ్వరుకు సన్మానం

ప్రజాశక్తి-కావలి

: కావలి పట్టణంలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న ది హోల్ సేల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో సంయుక్త సేవాసంస్థ 8వ వార్షికోత్స వం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా టి.వి.ఎస్. మెమోరియల్ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు ని వారి విశిష్ట సామా జిక సేవలను, ముఖ్యంగా కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు చేసిన సేవలను పురస్కరించుకొని కావలి నియోజకవర్గ ఎంఎలఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా.మస్తాన్ రావు శాలువా, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు.



క్రైం వార్తలు

లారీ దగ్ధం

ప్రజాశక్తి-దగదర్తి

ఇంజన్లో షార్ట్ సర్కిట్ వల్ల ఆరోగ్య పాల ట్యాంకర్ లారీ దగ్ధమైన ఘటన మండలంలోని ఉలవపాళ్ల సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ సుమన్ కథనం మేరకు.. చిత్తూరు నుంచి విజయవాడకు ఆరోగ్యపాలు లోడుతో లారీ ఉలవపాళ్ల వచ్చే సరికి ఒక్కసారిగా మంటలో ఎగిసి పడినాయని తెలిపారు. మంటలను గమనించిన లారీ డ్రైవర్ లారీలోంచి దూకేయడం వల్ల ఎటువంటి ప్రాణహాని లేదని వారు తెలిపారు.



ప్రమాదంలో గాయాలపాలైన బాధితుడు

బైక్‌ను ఢీకొన్న పెట్రోల్ ట్యాంక్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని నరసాపురం మొత్తలు రహదారి మధ్య మార్గంలో ద్విచక్ర వాహనదారుడిని పెట్రోల్ ట్యాంకర్ ఢీకొన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి మేరకు.. రావూరు గ్రామానికి చెందిన ఎస్‌కె రఫీ అనే వ్యక్తి మైపాడు నుంచి రావూరుకు వెళ్తుండగా నెల్లూరు నుంచి మైపాడుకు వస్తున్న పెట్రోల్ ట్యాంక్ అతివేగంతో వచ్చి రఫీనీ ఢీకొంది. తీవ్ర గాయాలు పాలైన రఫీని వెంటనే చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలానికి పోలీసు చేరుకుని కేసు నమోదు చేశారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం మున్నంగిదిన్నె గ్రామానికి చెందిన గోని పకీర్ (33) గ్రామ శివారులోని ఫారెస్ట్‌లో వేపచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆదివారం మృతిని భార్య రవళి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల మేరకు.. చనిపోయిన మృతుడు ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు, ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల సంతానం ఉన్నట్లు, మృతుడు మనస్థాపం చెంది ఉరేసుకుని చనిపోయినట్లు రిపోర్ట్ వచ్చిందన్నారు. సదరు రిపోర్ట్‌పై ఎస్ఐ ఎం.వెంకట్రావు కేసునమోదు చేసుకొని మృతదేహాన్ని కావలి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం బైక్‌పై వస్తున్న ముక్కు కామేశ్వరమ్మ (60)ను బుల్లెట్ బండి ఢీకొనడంతో కింద పడి గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఆమెను స్థానికులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాల మేరకు.. విడవలూరు మండలం రామతీర్థంకు చెందిన ఆమె అల్లూరులోని బంధువుల ఇంటికి వచ్చి స్థానిక పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకుని మనుమడితో వెళుతున్న క్రమంలో ప్రమాదం జరిగిందని బంధువులు తెలియజేశారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు.



చికిత్స పొందుతున్న మహిళ

తెల్లరాయి అక్రమ తవ్వకాలపై దాడులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని గువ్వాడి అటవీ ప్రాంతంలో అక్రమంగా తెల్లరాయిత ఒకలపై అటవీ శాఖ అధికారులు శనివారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఉదయగిరి రేంజ్ అధికారి తుమ్మల ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. తమకు ముందస్తు సమాచారం అందడంతో నిఘా పెట్టి తన సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. అక్రమంగా తెల్లరాయి తొవ్వతుండగా 200 హిటాచి మిషన్, టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని ఉదయగిరి అటవీశాఖ కార్యాలయానికి తరలించామన్నారు. కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.










వైసిపి పాలనలో దిగజారిన వృద్ధి రేటు : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు : టిడిపి హయాంలో 30 శాతం ఉన్న పరిశ్రమల వద్ధి రేటు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలనలో పది శాతానికి పడిపోయిందని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ అబ్దుల్ అజీజ్ విమర్శించారు. ఆదివారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న వనరులతో యువతతో రైతన్నల భాగస్వామ్యంతో టాప్ టెన్‌లో ఉండాల్సిన ఎపి అనుభవం లేని వ్యక్తి పాలనతో పురిటి నొప్పులు ఎదుర్కొంటుందని విమర్శించారు. టిడిపి నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, పనబాక భూలక్ష్మీ, కువ్వారపు బాలాజీ, ఆశిక్ అలీ ఖాన్, సుజన్ పాల్గొన్నారు.

త్వరితగతిన ఓటర్ వెరిఫికేషన్ పూర్తి

ప్రజాశక్తి-నెల్లూరు :టిడిపి కార్యకర్తలు సాంకేతికతను అందిపుచ్చుకొని హౌస్ మ్యాపింగ్, ఓటర్ వెరిఫికేషన్ తదితర పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఐటిడిపి ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులకు, బూత్ కన్వీనర్లకు ఇస్తున్న ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆర్‌టిఎస్, టిడిపి యాప్ ల నిర్వహణ, హౌస్ మ్యాపింగ్ అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. రూరల్ నియోజకవర్గం క్లస్టర్ ఇన్‌ఛార్జులు యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు ఉన్నారు.








ఘనంగా బ్రహ్మోత్సవాలు

నెల్లూరు :స్థానిక 12వ డివిజన్ చింతారెడ్డిపాళెంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తొలుత అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు









డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో ' శ్రీ వివేకా ' విజయభేరి

ప్రజాశక్తి -కందుకూరు : నాగార్జున యూనివర్సిటీ 5వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిసిసి గ్రూప్‌లో ఎ మనీషా 95శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలిచిం దన్నారు. ద్వితీయస్థానంలో నిలిచిన ఎం ఎస్తేర్ రాణి 93శాతం సాధిం చిందన్నారు. తతీయ స్థానంలో నిలిచిన ఆర్ లావణ్య 90శాతం, కె సౌమ్య 90శాతం సాధించారన్నారు. ఎంఎస్‌సిఎస్ గ్రూప్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆర్‌వి సాయి లక్ష్మి 97శాతం సాధించారన్నారు. ద్వితీయస్థానంలో నిలిచిన ఎస్‌కె ఆదాం బాషా 95శాతం సాధించారన్నారు. తతీయ స్థానంలో నిలిచిన ఎస్‌కె నజ్మ 92శాతం సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అధ్యా పకులను బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కర రావు, నరేంద్రబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

ఎంఎల్‌సి శ్రీకాంత్ పూజలు

ప్రజాశక్తి -కందుకూరు

ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ దంపతులు బాపట్ల జిల్లా లోని చందోలులోని భగలముఖి అమ్మవారిని ఆదివారం దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ వేద పండితులు ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ దంపతులకు తీర్థప్ర సాదాలు, వేద ఆశీర్వచనం, అమ్మవారి శేష వస్త్రాన్ని, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం పొన్నూరులో శ్రీ విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొన్నూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చందోలులో ఉన్న శ్రీ భగలముఖి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.


పూజలు నిర్వహిస్తున్న కంచర్ల శ్రీకాంత్

ఇంటింటా వైసిపి ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కష్ణాపురంలో 'జగనన్నే నువ్వే మా భవిష్యత్తు' కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గహ యజ మానుల నుంచి అంగీకారంతో గహాలకు జగనన్న స్టిక్కర్లు అంటించారు. వైసిపి నాయకులు మోటుపల్లి ప్రసాద్, నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కో కన్వీనర్ ఆలూరి రవి, ఉలవపాడు మండల వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ కరేటి కిరణ్‌కుమార్, గొల్ల మాధవ, కేశవరపు నాగ భూషణం, రాయి సురేష్ యాదవ్ ఉన్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు :ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 3వ డివిజన్ అధ్యక్షులు కోవి రవణయ్య, నేతలు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని టిడిపి నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆదివారం 3వ డివిజన్ ప్రాంతంలో స్థానిక నేతలు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు అందరూ సమాజ సేవలో ఎల్లవేళలా ముందుంటారని ఆయన కొనియాడారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న మనం ఎప్పుడూ ప్రజాపక్షం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.. నగర అధయక్షులు మమిడల మధు , క్లస్టర్ ఇంఛార్జి ముప్పల విజేత రెడ్డి, కువ్వరపు బాలాజీ, మాజీ కార్పొరేటర్ కొత్తూరు శైలజ, సుధీర్ , సురేష్, గోవర్ధన్ , శ్రీలక్ష్మి , నారాయణ రెడ్డి , సాంబయ్య , మల్లి పాల్గన్నారు.

రూ.కోట్లల్లో మత్స్య సంపద దోపిడీ..!

- అల్లూరు చెరువులో చేపల దందా
- గిరిజనులపై ఉక్కు పాదం
- పత్తాలేని ఫిషరీష్ యంత్రాంగం

ప్రజాశక్తి–అల్లూరు : మండల కేంద్రంలోని అల్లూరు చెరువు పూర్తి ఆయకట్టు విస్తీర్ణం సుమారు 1800 ఎకరాల విశాలమైన భౌగోళికం కలదు. ఈ చెరువుకు పడమర బాగాన గ్రద్దగుంట, శింగపేట గ్రామాల ప్రజలు నివసిస్తూ ఉంటారు. నిత్యం జల కళతో కన్నుల పండువగా ఈ చెరువు ఆహ్లాదకరంగా మండల ప్రజలకు దర్శనమిస్తుంది. ఈ చెరువు ప్రాముఖ్యత వ్యవసాయ రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించడమే కాకుండా ఇందులో కోట్లు విలువచేసే మత్స్య సంపద దాగి ఉంది. ఈ క్రమంలో అధికార పార్టీ నేతలు పట్టపగలే విలువైన సంపదను దర్జాగా కొల్లగొడుతూ ఉంటే ఫిషరీస్ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్తాలేని మత్స్యశాఖ అధికారులు ఎక్కడ అంటూ సూటిగా ప్రశ్నిస్తున్నారు. గతంలో పొన్నపూడి ఫిషరీస్ సొసైటీ, శంభన్ ఫిషరీస్ సొసైటీలతో చెరువుపై ఆధిపత్యాన్ని సాగిస్తున్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు అధికారంలో ఉన్న నేపథ్యంలో అందిన కాడికి దోచుకొని అంతా దారి మళ్లించారు. ఆరగాణి చెరువులో 30 కేజీల బడా మత్స్య సంపద దాగి ఉంది. ఇదే తరహాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేవలం 4 సంవత్సరాల వ్యవధిలో రూ.50 కోట్లు విలువచేసే మత్స్య సంపదను దోచుకోవడం జరిగింది. అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఒక నేత ఈ చెరువుపై దందా సాగించి వచ్చిన ఆదాయాన్ని ఎస్సి, ఎస్టి కాలనీల అభివృద్ధికి ఖర్చు చేస్తానంటూ వెల్లడించారు. (అల్లూరు మేజర్ పంచాయతీ) ప్రస్తుత నగర పంచాయతీలో ఏ గ్రామాన్ని అభివృద్ధి చేశారో తెలపాలని ప్రజలు ఆ నేతను నిలదీస్తున్నారు. చెరువుకు వెళ్లే పిల్ల కాలువల్లో చిన్న వలలను వేసుకొని జీవనం సాగిస్తున్న పేద గిరిజనులపై ఉక్కు పాదం మోపి తీవ్రస్థాయిలో దాడులకు పాల్పడ్డ సంఘటనలు కోకొల్లుగా ఉన్నాయి. అధికార పార్టీ నేతల అహంతో తమ బతుకులపై దెబ్బకొట్టి వలలు లాక్కొని వెళ్లి వారి గుప్పెట్లో పెట్టుకొన్నారని తమపేర్లు ఎట్టి పరిస్థితిలో వెల్లడించవద్దని కన్నీరు మున్నీరుగా విలపించారు. నగర పంచాయతీలో అత్యధికంగా ఎస్టిలు అధిక శాతంలో ఉండగా ఈ చెరువుపై వారికి ఎలాంటి హక్కులు లేకపోవడం దారుణం. వారిపై ఆధిపత్యాన్ని చలాయిస్తూ కొంతమంది పెత్తందారులు అక్రమ సంపాదనను జమ చేసుకుంటున్నారు. అత్యంత మత్స్య సంపద కలిగిన ఈ చెరువుపై అధికారులు లక్షల్లో లబ్ధి పొంది ప్రభుత్వ సంపదకు తూట్లు పొడవడం చాలా అన్యాయమని అధికారుల వ్యవహార శైలిపై ఆగ్రహావేశాలు వ్యక్తపరుస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈ చెరువుపై ఎలాంటి నిబంధనలు అలాగే వేలంపాటలు ఉండవని కొందరు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయలు దోచుకుంటున్న అధికార పార్టీ నేతలపై ఒక్క కేసు నమోదు కాలేదని అంటున్నారు. రాత్రి,పగలు తేడా లేకుండా కొంతమంది అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తపరుస్తున్నారు. చెరువుకట్టపై దర్జాగా గుడిసెలు, ఐసు బాక్సులు, టబ్బులతో ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని చేపలను పట్టి అంతా చక్కదిద్దుకుంటున్నారు. అంతేకాకుండా దర్జాగా బోట్లను తిప్పుతూ చేపలు, రొయ్యలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా మత్స్యశాఖ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ఈ దోపిడీని అరికట్టి ప్రభుత్వ సంపదను కాపాడాలని కోరుతున్నారు.


విశాలంగా ఉన్న అల్లూరు చెరువు


చెరువు కట్టపై దర్జాగా వేసి ఉన్న గుడిసెలు


చెరువులో ఉన్నబోట్లు


ఎంఎల్ఎ రామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

బీద, రామిరెడ్డిలకు ఘన సత్కారాలు

ప్రజాశక్తి-కావలి

"వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు జయంతి" సందర్భంగా ఆదివారం కొత్త బజార్‌లో ఉన్న వాసవి మాత ఆలయానికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీదా మస్తాన్ రావు, ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆది లక్షిమమ్మ విచ్చేశారు. వారికి మంగళమేళాలతో స్వాగతం పలికి వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కమిటీ నిర్వాహకులుతో గుడి అభివృద్ధి గురించి తెలుసుకొన్నారు. తదనంతరం కమిటీ సభ్యులు, అభిమానులు బీదమస్తాన్‌రావుని, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు.


కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

అధిక ధరలతో పేదల అవస్థలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తూ దేశ సంపదని అదానీకి కట్టబెడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన అనుమసముద్రంపేట గ్రామంలో దర్గావీధి పలు ప్రాంతాలలో మండల నాయకులు ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచిన నిత్యావసర సరుకులు, కూరగాయలు పెట్రోల్, డీజిల్ కరెంట్ ఛార్జీలు ఇలా అనేక రకాల వాటిపై ధరల విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బంది పడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ధరలను నియంత్రించవలసిందిగా వారు డిమాండ్ చేశారు. అనంతరం ప్రజలకు వ్యాపారస్తులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అస్లాం, సిఐటియు మండల కార్యదర్శి గయాజ్, ఆవాజ్ మండల కార్యదర్శి నిస్సార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : బిజెపి నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ నుండి దేశాన్ని రక్షించాలని సిపిఎం, సిపిఐ నాయకులు ఆదివారం ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాల్సిన ప్రజల మధ్య ఆర్ఎస్ఎస్, బిజెపి మతవిద్వేషాలను రాజేస్తుందన్నారు. మరొకవైపు అదాని, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోసిపెట్టుతుందని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, జమ్మలపాలెం పార్టీ శాఖ కార్యదర్శి అడపాల సురేష్, డివైఎఫ్ఐ మేఘనాథ్, నాయకులు తిరుపతయ్య, హరి, సిపిఐ నాయకులు దమ్ము దర్గా బాబు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలోని ఊటుకూరు గ్రామం ఇందిరా నగర్ కాలనీలో వి.పి.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.పి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఊటుకూరు పంచాయతీ, ఇందిరా నగర్ ఎస్.టి .కాలనీకి రావడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఊటుకూరు పంచాయతీ చాలా మోడల్ పంచాయతీ అని విన్నాననీ, ముఖ్యంగా 7 మంది ట్రైనీ కలెక్టర్‌లకు ఆతిథ్యం ఇచ్చి వారి శిక్షణలో భాగస్థులవ్వడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు. దీనికి గానూ పంచాయతీ సర్పంచ్ దొడ్డా వెంగమ్మకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అభివృద్ధిలో చాలా వెనకబడి ఉన్న మెట్ట ప్రాంతాలంటే ప్రత్యేకమైన అభిమానమన్నారు. ఈ ప్రాంతానికి ఎదోక రూపంలో సహాయపడాలనేదే తన సంకల్పమన్నారు. అందుకోసమే తాను వి.పి.ఆర్. ఫౌండేషన్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తే బాగుంటుందని వి.పి.ఆర్ అమృతధారను ప్రారంభించానని తెలిపారు. 2017వ సంవత్సరం నుంచి మన ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 103 ప్లాంట్లకుపైగా ప్రారంభించామన్నారు. అంతేకాకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌కు సంబంధించి నిరంతరంగా ఏ సమస్య వచ్చినా, వెంటనే తగు చర్యలు తీసుకొని సజావుగా నడిచే విధంగా సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలకు గానూ 24 ప్లాంట్లను ఇది వరకు ప్రారంభించి ప్రజల దాహార్తిని తీరుస్తూ ముంధుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, సర్పంచ్ ఆర్.వెంగమ్మ, మాజీ ఎంపిటిసి ఆర్.కొండయ్య, ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు గ్రామస్తులున్నారు.



ప్రముఖ కొరియోగ్రాఫర్ మాస్టర్ చైతన్య మృతి

ప్రజాశక్తి-లింగసముద్రం

తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో విషాదం అలుముకుంది. ప్రముఖ డ్యాన్స్ షో అయిన "ఢీ" కొరియోగ్రాఫర్ డ్యాన్స్ మాస్టర్ చైతన్య బలవన్మరణానికి పాల్పడ్డాడు. నెల్లూరులోని పొదలకూరు రోడ్‌లోని నెల్లూరు క్లబ్ హోటల్‌లో అతను హ్యాంగ్ చేసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు చైతన్య ఆత్మహత్యకు ముందు రికార్డ్ చేసిన సెల్ఫీ వీడియో బయటికొచ్చింది. తనకు చాలా అప్పులున్నాయని, ఏం చేయాలో, ఎలా తీర్చాలో అర్ధంకావడం లేదని చైతన్య ఆ వీడియోలో పేర్కొన్నాడు. ఈ పని చేస్తున్నందుకు తన తల్లిదండ్రులకు, తన తోటి డ్యాన్స్ మాస్టర్లకు, డ్యాన్సర్లకు సారీ చెప్పాడు చైతన్య. అప్పులు ఇచ్చినవాళ్లు చేసే ఒత్తిడి తట్టుకోలేక పోతున్నానని, మరో దారి లేక ఇలా చేస్తున్నానని తెలిపాడు. లింగసముద్రం మండలం ముత్యాలపాడు పంచాయతీ లోని ముత్తం వారి పాలెం గ్రామ నివాసి



ప్రజాశక్తి
సోమవారం 1 మే 2023

పట్టువీడని 'మేకపాటి'..!

ఉదయగిరి రాజకీయాల నుంచి మేకపాటి కుటుంబం వెనక్కి తగ్గడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన ఆ కుటుంబం నుంచే ఎవరో ఒకరు రంగంలో ఉండాలని ఆ కుటుంబ పెద్ద మాజీ ఎంపి మేకపాటి రాజ మోహన్ రెడ్డి ఆశపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే తన మూడో సోదరుడు మేకపాటి రాజారెడ్డిని ఉదయగిరి నుంచి రంగంలోకి దింపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నేడు ఆయన నెల్లూరు రానున్నారు. ఇక్కడ నుంచి నలుగురు వ్యక్తులు టికెట్ కోసం పోటీపడు తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల తొలుత చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె రచనారెడ్డి, అటు తరువాత అల్లుడు ఆదాల వంశీ కృష్ణారెడ్డి పేర్లు ముందుకొచ్చాయి. చివరికి వారు వెనక్కి వెళ్లారు. ఇక మేకపాటి కుటుంబం ఉదయగిరి నుంచి వెనక్కి వెళ్లారని అందరూ భావించారు. ఊహించని విధంగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి తమ్ముడు రాజారెడ్డి, రాజమోహన్‌రెడ్డి చిన్న కుమారుడు పృథ్వీరెడ్డి పేర్లు వచ్చాయి. చివరికి రాజారెడ్డిని రంగంలోకి దించేలా కనిపిస్తున్నారు.

..రంగంలోకి మేకపాటి రాజారెడ్డి
..40ఏళ్ల చరిత్ర వదలలేక


మేకపాటి రాజారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉదయగిరి రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. ఇక్కడ నుంచి ఎవరు రంగంలో ఉంటారనే విషయం పై కొత్త కొత్త పేర్లు ముందుకొస్తున్నాయి. తాజా మేకపాటి రాజారెడ్డి పేరు వినిపిస్తుంది. మేకపాటి రాజామోహన్‌రెడ్డి చిన్న తమ్ముడు రాజారెడ్డి, బెంగుళూరులో కాంట్రాక్టర్, వ్యాపారవేత్తగా ఉన్నారు. ఉదయగిరి ప్రాంతంలో మేకపాటి కుటుంబానికి 40 సంవత్సరాల చరిత్ర ఉంది. 1983 నుంచి మేకపాటి రాజామోహన్‌రెడ్డి కుటుంబం ఉదయగిరిలో తమ ప్రాభల్యం చూపుతోంది. ఆయన సోదరుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఇటీవల వైసిపి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నలుగురు నేతలు ఈ స్థానం నుంచి పోటీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తమ కుటుంబం నుంచి ఉదయగిరి చేజారుతు ందని భావించిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇటీవల సిఎం జగన్‌ను కలిసి సందర్భంగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె, ఆదాల రాఘవరెడ్డి కోడలు ఆదాల రచనారెడ్డిను ప్రతిపాదించినట్లు తెలిసింది. ఆదాల వంశీకృష్ణారెడ్డి ఎలా ఉంటారని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. ఈ విషయమై గతనెల 24న హైదరాబాద్‌లో ఆ కుటుంబం కూర్చొని మాట్లాడు కున్నట్లు తెలిసింది. రచనారెడ్డి, ఆదాల వంశీకృష్ణారెడ్డి ఇద్దరు విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి తెలిపినట్లు తెలిసింది.

ఇప్పటికే ఉదయగిరిలో మెట్టుకూరు ధనంజయరెడ్డి, మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి నేనంటే నేను అంటూ పోటీలో ఉన్నారు. మేకపాటి కుటుంబం వెనక్కి వెళ్లిందని చెప్పడంతో మళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టారు. గత వారం రోజుల నుంచి మేక పాటి రాజామోహన్‌రెడ్డి వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి తమ కుటుంబానికి అవకాశం ఇస్తానని చెప్పారని అలాంటి సమయంలో ఎందుకు టికెట్ వదులుకోవాలని ఉద్దేశంతో తన సోదరుడు మేకపాటి రాజారెడ్డితో మాట్లాడి నట్లు సమాచారం. ఇప్పుడు నియోజక వర్గాన్ని వదిలేస్తే 40 సంవత్సరాల చరిత్ర కనుమరుగవుతుందని పోటీ చేయాలని చెప్పినట్లు సమాచారం. అందుకు ఆయన అంగీకరించినట్లు నేడు నగరానికి వస్తున్నట్లు తెలిసింది. అన్ని విషయాలను నేరుగా రాజామోహన్‌రెడ్డితో మాట్లాడ నున్నట్లు తెలిసింది. మరో వైపు ఆదివారం ఉదయగిరి నియోజక వర్గంలో వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పర్యటించారు. కొంత ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసిపి నేతల మధ్య వాగ్వివాదం జరిగింది. ఒకటి, రెండు రోజుల్లో ఉదయగిరి టికెట్ విషయంలో ముఖ్య మంత్రి క్లారిటీ ఇవ్వనున్నట్లు ఆపార్టీ వర్గాల ద్వార తెలిసింది. ఏం జరుగుతుందో చూడాలి.


మాట్లాడుతున్న నాయకులు

శ్రీశ్రీ కవితలు స్ఫూర్తి దాయకం

ప్రజాశక్తి-నెల్లూరు

తెలుగు సాహిత్యంలో శ్రీ శ్రీ అంటే ఓ విస్ఫోటనం అని, తెలుగు వారు ఉన్న ప్రతి ప్రాంతంలో శ్రీశ్రీ పేరు వినపడుతూనే ఉంటుందని ప్రముఖ కవి ఈతకోట సుబ్బారావు అన్నారు. ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ 113వ జయంతి సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, సాహితీ స్రవంతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జెవిఎస్ ట్రస్టు బాధ్యులు నరసింహారెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా ఈత కోట సుబ్బారావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తును మానవ కళ్యాణమయంగా స్వప్నించిన కవి శ్రీశ్రీ అన్నారు. అందమైన అబద్దాలతో కవిత్వాన్ని చాలా గొప్పగా చెప్పోచ్చు.. నిజాలతోనే అసలైన కవిత్వం కనిపిస్తుందని శ్రీశ్రీ అన్నారన్నారు. సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి పి.గోపినాధ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాభిమానులు శ్రీశ్రీ పరిచయం అవసరం లేదన్నారు. ఆ మహాసుభావుని కవిత్వంలో పంక్తులు మనిషిని కదిలించి వేస్తాయన్నారు. మానవుడే నా సంగీతం.. మానవుడే నా సందేశం అన్న మహత్తర సంకల్పంతో ఆధునిక కవిత్వ సృజన చేసిన యుగకర్త శ్రీశ్రీ అన్నారు. కార్యక్రమంలో ఎన్ నవకోటేశ్వరరావు, సిహెచ్ శ్రీహరి, గౌస్‌బాషా, విజయకుమార్, బలరాం, ఆర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా వసతులు, విద్యాబోధన జరుగుతోందని సమగ్ర శిక్ష ఎఎంఒజి సుధీర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని ముంగలదొరువు పాఠశాలలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సుధీర్‌బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని విధాలుగా ప్రయివేట్ పాఠశాలలకు పోటీగా నిలుస్తున్నాయన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ షేక్. గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యా బుద్దులు నేర్పడంతోపాటు విద్యార్థులలో దాగివున్న సజనాత్మకను వెలికితీయడం లో ఎంతో సమర్ధులన్నారు. పేరెంట్స్ కమీ టీ సభ్యులకు, అంగన్‌వాడీ సిబ్బందికి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. హజరత్తయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు నక్కా సుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షులు ఎన్. దశరథ రాములు, ఉదయ భాస్కర్, జిల్లా సభ్యులు టి. శ్రీనివాసు లు, మండల అధ్యక్షులు అవ్వారు శ్రీధర్ బాబు, ప్రధాన కార్యదర్శి ఇ బాలకష్ణ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, అంకయ్య.

ప్రత్యేక ఆరాధన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ఇస్కపాలెం సెంటర్లో గల క్రైస్తవ ఆరాధన మందిరంలో ఆదివారం ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఫెలోషిప్ ఆఫ్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ చైర్మన్, పాస్టర్ కుందవరం బాబి ఇమ్మాన్యుయేల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులుగా బ్రదర్ కొరివి చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. పి. హజరతయ్య, షేక్. అహ్మద్ బాషా పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న నాయకులు

'మే'డే ర్యాలీ, సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :

ప్రపంచ కార్మికదినోత్సవం మేడే సందర్భంగా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు వలేటివారిపాలెంలో జరిగే కార్మిక ప్రదర్శన, సభను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఆటో ప్రచార కార్యక్రమాన్ని రైతుసంఘం జిల్లా నాయకులు మాదాల రమణయ్య ఆదివారం సాయంత్రం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడారు. కార్మిక, కర్షక ఐక్యతను చాటే మేడే దినోత్సవాన్ని సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిపాలెంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు కార్మికులు, రైతులతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. సభకు అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి కూలీలు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, విఆర్ఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ప్రచారంలో మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లాకమిటీ సభ్యులు దువ్వూరు జాన్, విఆర్ఎల సంఘం నాయకులు కామినేని నాగూర్, ఎస్ హరి, మాల్యాద్రి ఉన్నారు.

శ్రమశక్తి విలువను చాటేదే కార్మిక దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

పారిశ్రామిక రంగం ఎంత అభివద్ధి చెందినా మానవ శ్రామికుల ఆవశ్యకత ఎంతైనా ఉందని, అటువంటి శ్రామికుల శక్తి విలువను చాటేదే మే డే 'కార్మిక దినోత్సవం' అని టిడిపి నాయ కులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల పండుగ రోజని, ఈ నేపథ్యంలో కార్మిక వర్గాలకు, జిల్లా ప్రజానీకానికి మేడే దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. చరిత్రలో పారిశ్రామికీకరణ ఆరంభం మానవ జీవన స్థాయిలో అనూహ్య మార్పులు తెచ్చిందని, మానవ శ్రమశక్తి విలువను సగర్వంగా చాటుతున్న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ప్రతిఒక్కరూ జరుపుకోవడం గర్వించ దగ్గ విషయమన్నారు. నేటి అధు నాతన సాంకేతిక యుగంలో రోబోటిక్ యాంత్రిక శక్తి అధికంగా వినియోగంలోకి రావడంతో మానవ కార్మికులు పని భద్రత కోల్పోతారన్నది ఒట్టి అపోహ మాత్రమేనని, పారిశ్రామిక రంగం ఎంతగా అభివద్ధి చెందినా మానవ శ్రామికుల అవసరం కచ్చితంగా ఉండా ల్సిం దేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది అసంఘటిత కార్మికులు దైనందిన పనుల్లో ప్రమాదాలకు గురవుతూ వారి కుటుంబాలకు భద్రత కరువైందన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తిస్తూ గత ముఖ్యమంత్రి చంద్రబాబు అమలులోకి తెచ్చిన చంద్రన్న బీమా పథకం కార్మిక కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తే దానిని ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాదిగా పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికుల సమస్యలు తీర్చేందుకు కషి చేస్తానని, న్యాయమైన హక్కుల సాధనకు తెలుగుదేశం పార్టీ ప్రతినిధిగా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

వైఎస్ఆర్ నగర్‌లో ప్రచార భేరి



ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం, సిపిఐ కేంద్ర కమిటీ పిలుపు మేరకు రూరల్ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో " ప్రచార భేరి "కార్యక్రమం వైఎస్ఆర్ నగర్ సెంటర్ ప్రాంతంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు మాట్లాడుతూ 8 సంవత్సరాలు అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, ప్రైవేటు రంగ సంస్థలకు అప్పగించేందుకు వేగంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. దేశంలో కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను హరించే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించడం పట్ల కార్మికుల్లో ఆందోళన నెలకొంటుందన్నారు. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని దేశాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు వాసుదేవరావు ప్రకాష్ ,ఉమాల్ సాహెల్ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు


మేడే శుభాకాంక్షలు
1 MAY HAPPY LABOUR DAY
కార్మికులకు, కర్షకులకు
ప్రజలకు, ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారి
జయంతి సందర్భంగా విప్లవజోహార్లు...
NELLORE DISTRICT
AUTO WORKERS UNION
నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం
(రి.నెం.సి-2379) (సి.ఐ.టి.యు అనుబంధం)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ


మేడే
శుభాకాంక్షలు
ఎర్రని రక్తాన్ని చెమటగా చిందించి
సంపద సృష్టించే కార్మికులారా..
కర్షకులారా..
సామ్రాజ్యవాద ప్రపంచీకరణ
దోపిడీని ఎదిరిద్దాం..
రండి కదిలి రండి..
పోరాడితే పోయేదేమీ లేదు
బానిస సంకెళ్ళు తప్ప.
మేడే శుభాకాంక్షలతో...
Andhra Pradesh Medical &
Sales Representative Union
S.P.S.R. Nellore District


మేడే
శుభాకాంక్షలు
ధనమై.. ఇంధనమై..
దేశప్రగతి నావను నడిపిస్తున్న
శ్రామిక జనావళికి
ప్రపంచ కార్మికుల దినోత్సవం
మేడే శుభాకాంక్షలు
ఆశయాలను పరిమితం చేసుకోకూడదు..
ఉన్నత లక్ష్యాల సాధనకు అంకితభావం కావాలి...
- కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారు
ఆప్కాస్ వద్దు.. పర్మినెంట్ చేయాలి..
సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి...
A.P. మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్
రి.నెం. హెచ్-46 (సి.ఐ.టి.యు. అనుబంధం.)
ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా కమిటి.


మేడే శుభాకాంక్షలు
Regd .No.10/60
The S.P.S.R Nellore District
Lorry Owners
Association
V.Chinna Reddy
President
98481 70775
P.L.Narayana
Secretary
98492 70138
Shaik Khadeer
Treasure
98487 30019
5/403, Rosireddy Buildings, Stone Housepet, Nellore-2
Phone: 0861-2322193 - Yard : 9246430553


మేడే శుభాకాంక్షలు
UTF
HAPPY
MAY
DAY
సంస్కరణ వాదం.. మతోన్మాదం..
సామ్రాజ్యవాదం, ముప్పేట దాడి చేస్తున్న వేళ..
సామూహిక నిర్లక్ష్యంతో
పేద, మధ్య తరగతి నలుగుతున్న వేళ
సాంస్కృతిక వలసీకరణ, అనిశ్చితత్వం చుట్టుముట్టిన
మరో ప్రపంచపు త్రేతాగ్నిలా వచ్చింది మేడే !
విముక్తి పోరాటాల వసంతంలా వచ్చింది మేడే !
మేడే స్ఫూర్తినందుకొందాం ! ఉద్యమాలకు పదునుపెడదాం !!
కార్మిక, కర్షక, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి !!
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
నెల్లూరు జిల్లా యు.టి.ఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.


మేడే శుభాకాంక్షలు
HAPPY LABO
ప్రపంచ
కార్మికుల దినోత్సవం
మేడే సందర్భముగా
కార్మికులకు, కర్షకులకు
మరియు ప్రజలకు
మేడే
శుభాకాంక్షలు
Ashok Reddy 98481 70614
VISHNU INDUSTRIES
Manufacturers of
R.C.C Spun Pipes &
Other R.C.C. Products
Pothireddypalem, Kovur Mandal, SPSR Nellore Dist.
E-mail: vishnu.ashokreddy@gmail.com


భారత స్వాతంత్రోద్యమ వీరులు..
మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతలు.. నిస్వార్ధ ప్రజాసేవకులు...
సామ్రాజ్యవాద ప్రపంచీకరణ నశించాలి.. సోషలిజం వర్ధిల్లాలి...
కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు
ప్రపంచ కార్మికుల దీక్షా దినం
మేడే
శుభాకాంక్షలు
కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్‌కోడ్స్ రద్దు చేయాలి..
పాత కార్మిక చట్టాలను పునరద్ధరించాలి..
హమాలీ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలి..
హమాలీలను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం రూపొందించాలి...
ది రైల్వే వ్యాగన్ లోడింగ్ అండ్
అన్‌లోడింగ్ వర్కర్స్ యూనియన్
రి.నెం: సి.538 (సి.ఐ.టి.యు అనుబంధం), పడుగుపాడు, నెల్లూరు


శుభాకాంక్షలు
ఎర్రని రక్తాన్ని చెమటగా
చిందించి..
సంపద సృష్టించే
కార్మికులారా.. కర్షకులారా ..
సామ్రాజ్యవాద ప్రపంచీకరణ
దోపిడిని ఎదిరిద్దాం
రండి కదలిరండి..
పోరాడితే పోయేదేమీ లేదు
బానిస సంకెళ్ళుతప్ప...
కార్మికులకు, కర్షకులకు
మేడే శుభాకాంక్షలు
నిర్వహణ కమిటీ
డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం
నెల్లూరు